జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం | 06 | జూలై | 2025 | పేజీలు: 08

## మహంకాళి జాతరకు ఎమ్మెల్యే పద్మారావుకు ఆహ్వానం
2



# జగన్నాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి



### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- మైలార్దేవుపల్లి డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా పూరి జగన్నాథ్ రథయాత్ర
- రథయాత్రలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జూలై 05 (ప్రజా జ్యోతి):** పూరి జగన్నాథ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో పూరి జగన్నాథ్ రత యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామివారిని పూజించిన, రథయాత్రలో పాల్గొన్న సకల శు భాలు కలుగుతాయని పేర్కొన్నారు. ప్రపంచంలోనే ప్రతి హిందువు ..మిగతా 2లో



## జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ ప్రారంభించిన పుల్లెల గోపీచంద్

*హైదరాబాద్, జూలై 5 (ప్రజా జ్యోతి):* యువతలో క్రీడాస్ఫూర్తిని, జాతీయ సమైక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన ది గాడియం స్కూల్ 'జిమ్‌క్విన్' రెండో ఎడిషన్‌ను శనివారం ..మిగతా 2లో



## ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలి

- తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య
- చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం
- ఉపాధి హామీ పథకానికి మరింత ప్రమాద పరిస్థితి
- జూలై 9న దేశవ్యాప్త గ్రామీణ బంద్
- కార్మిక కర్షకులు గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలి

యాచారం, జులై 05 (ప్రజాజ్యోతి): అన్ని వర్గాల పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఉపాధి హామీ పథకాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తు చట్టాన్ని తొలగించేందుకు కుట్ర పన్నుతోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు. శనివారం మొగుళ్ల వంపులో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను వ్యకాసం సందర్శించింది. అనంతరం అంజయ్య మాట్లాడారు. కూలీలకు చేసిన పనికి సకాలంలో డబ్బులు రాక



ఇబ్బందులు పడుతున్నారని ఓవైపు క్రమం తప్పకుండా పేస్లిపులు ఇవ్వడం ..మిగతా 2లో

## విద్యార్థులు ఏఐ, రోబోటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని
# పెంపొందించుకోవాలి

### బీఆర్ఎస్ విప్,ఎమ్మెల్యే కేపీ వివేకానంద్.

- చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ప్రారంభం

**కుత్బుల్లాపూర్ జులై 5(ప్రజా జ్యోతి):** 126 - జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భగత్ సింగ్ మార్గ్ లో గల చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన రోబోటిక్ ల్యాబ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ.ఐ.)తరగతి గదులను బిఆర్ఎస్ విప్,కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నేటి విద్యార్థులు ..మిగతా 2లో



## ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

లేదన్నారు. రెండు పూటలా ఫోటోలు తీసే విధానంతో కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ పద్ధతి ఇలాగే కొనసాగితే కూలీల సంఖ్య క్రమంగా తగ్గిపోతుందన్నారు. నూతన పద్ధతులతో కేంద్ర ప్రభుత్వం పొమ్మనలేక పొగబెడుతుందని అన్నారు. వీటన్నిటి పరిణామంలో ఉపాధి హామీ పథకానికి మరింత ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొందన్నారు. జులై 9న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ లో బిజెపి మెడలు వంచి ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని బంద్ లో కార్మిక కర్షక లోకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## మహంకాళి జాతరకు ఎమ్మెల్యే పద్మారావుకు ఆహ్వానం..



**సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 5 (ప్రజాజ్యోతి):** చారిత్రాత్మక ఉజ్జయిని మహంకాళి బోనాలు వేడుకలను సాంప్రదాయబద్ధంగా,ఏలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వర్తించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రభుత్వానికి సూచించారు.సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి దేవాలయాన్ని సందర్శించి బోనాల వేడుకల్లో భాగస్వామ్యం కావాలని ఆలయం కార్యనిర్వహణాధికారి మహేందర్ రెడ్డి,ప్రధానా అర్చకుల నేతృత్వంలోని బృందం మోండా మార్కెట్ టకార బస్తీలోని పద్మారావు గౌడ్ నివాసాన్ని శనివారం సందర్శించి ఆహ్వాన పత్రికను అందజేసింది.ఆలయ సాంప్రదాయ బద్దంగా పద్మారావు దంపతులను సత్కరించి ఆశీర్వాదం అందించారు.ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏఐ, రోబోటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**మొదటి పేజీ తరువాయి...**

సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని ఎదగాలని విద్యావిధానంలో వస్తున్న మార్పులక నుగుణంగా రోబోటిక్ విద్య ఎంతో అవసరమన్నారు. విద్యా వ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న మార్పులకు అనుగుణంగా సాధారణ విద్యతోపాటు, సాంకేతిక విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముందుగాకుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చైతన్య పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల యాజమాన్యానికి అయన అభినందనలు తెలిపారు.రోబోటిక్ ద్వారా సులభతరంగా పాఠ్యాంశాలు విద్యార్థులు అర్థం చేసుకోవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారి, కార్పొరేటర్ జగన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.నాగరాజు, కోశాధికారి పరుశురాం గౌడ్, వివిధ ట్రస్మా కే. శ్రీనివాస్ చారి, నర్సిరెడ్డి, శ్రీకాంత్, సుశీల్ కుమార్, కాశిరెడ్డి, సుబ్రహ్మణ్యం, షోయబ్, అంజన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, ధన్ సాగర్ తో పాటు వివిధ పాటల కరస్పాండెంట్ లు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# జగన్నాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

స్వామివారిని కొలుస్తూ తమ మొక్కలను తీర్చుకుంటారని, ప్రతి ఏటా పూరిలో నిర్వహించే స్వామివారి రథయాత్రలో లక్షలాదిమంది భక్తులు ప్రత్యక్షంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారని అన్నారు ఈ సంస్కృతి మన హిందూ సంప్రదాయానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. స్వామి వారి కృప దయతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్ గౌడ్, ధనుంజయ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ ప్రారంభించిన పుల్లెల గోపీచంద్





**మొదటి పేజీ తరువాయి...**

ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ చేతుల మీదుగా ప్రారంభించినట్లు స్కూల్ డైరెక్టర్ కె.కీర్తి రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ ఈవెంట్‌లో దేశంలోని 15 రాష్ట్రాల నుంచి 850 మంది యువ జిమ్నాస్ట్‌లు పాల్గొంటారని తెలిపారు. గాడియం స్కూల్ నుంచి 107 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. భారత సైన్యానికి చెందిన కల్నల్ కమలేష్ మిశ్రా, పోలీసు సూపరింటెండెంట్(ఇంటెలిజెన్స్) శిరీష రాఘవేంద్ర హాజరై జిమ్నాస్ట్‌లను అభినందించారు.

# చెత్తను రోడ్డు పక్కన వేయకుండా

# చెత్త బండ్లలోనే వేయాలి

**బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ఈఈ యాదయ్య**

**గంధంగూడ లోని లిబ్డామ్ విల్లా రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభ్రత పచ్చదనం పై అవగాహన కార్యక్రమం**






రాజేంద్రనగర్, జూలై 05 (ప్రజా జ్యోతి) చెత్తను రోడ్డు పక్కన వేయకుండా చెత్త బండ్ల లోనే వేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ఈఈ యాదయ్య పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడ లోని లిబ్డామ్ విల్లా రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభ్రత పచ్చదనం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అసోసియేషన్ వారితో కలిసి మొక్కలు నాటిన డిప్యూటీ ఈ యాదయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి.

ప్రధాన రహదారి వద్దరోడ్డు పక్కన ఉన్న చెత్త డంపింగ్నుపరిశీలించి అక్కడ ఉన్న చెత్తను వెంటనే తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అందరి సహకారంతో ఫిరంచెరువు ప్రధాన రహదారి ప్రవేశద్వారం వద్ద శుభ్రతతో కూడిన వాతావరణం ఏర్పడిందన్నారు. ఇలాంటి కార్యక్రమం అన్ని కాలనీలో నిర్వహించాలన్నారు. మున్సిపల్ సిబ్బంది కూడా ఎంతో కష్టపడుతున్నారని, ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా చేసి మున్సిపాలిటీ నుంచి వచ్చిన చెత్త బండలో మాత్రమే చెత్తను వేయాలన్నారు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం నిషేధమన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. అందరూ సమిష్టిగా పరిసరాల పరిశుభ్రత లో కలిసి రావాలన్నారు. అప్పుడే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోగలుగుతామన్నారు.గంధం గూడా లోని లిబ్డామ్ విలాస్ రెసిడెన్సి ముందు చెత్తను తొలగించి పరిశుభ్రంగా

ఉంచడానికి మున్సిపల్ అధికారులకు ఆదేశించిన మున్సిపల్ డిప్యూటీ ఈఈ యాదయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి లకు లిబ్డామ్ విల్లా రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్**



మోమిన్ పెట్ జూలై5 (ప్రజా జ్యోతి) భూములలో పెండింగ్ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ  జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ పేర్కొన్నారు శనివారం మండల్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూముల పెండింగ్ సమస్యలను రెవెన్యూ అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు ప్రతి నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందరికీ వచ్చే విధంగా చూడాలని అన్నారు ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి అని అన్నారు పెండింగ్లో ఉన్న ఉపాధి కూలీలకు డబ్బులు వెంటనే విడుదల చేయాలి అన్నారు గ్రామాలలో సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని కోరారు వీధిలైట్లు లేక గ్రామాలలో అవస్థలు పడుతున్నారు వాటిని సరిచేయాలని అన్నారు గత ప్రభుత్వం స్మశాన వాటిక ఏర్పాటు చేశారు వాటిని ఇప్పటివరకు ప్రారంభించలేదని అన్నారు స్మశాన వాటిక లను వెంటనే ప్రారంభించాలని గ్రామాలలో చనిపోయిన శవాలను కాల్చడానికి స్మశాన వాటికలను ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని ఉపయోగ ంచకపోతే ఎలా అని ప్రశ్నించారు స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని కరెంటు బోరు నీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ప్రతి వాహనదారుడు నంబర్ ప్లేట్ గల వాహనాన్ని మాత్రమే నడపాలి

**ఎస్సై అరవింద్.**




మోమిన్ పేట్ జూలై 5 (ప్రజా జ్యోతి) ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు నంబర్ ప్లేట్ గల వాహనాన్ని మాత్రమే నడపాలని మోమిన్ పేట ఎస్ఐ అరవింద్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేయగా నంబర్ ప్లేట్ లేని వాహనాలను ఆపి వాటికినంబర్ ప్లేట్ వేయించి పంపారు.

అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరి ంచారు. అలాగే ప్రతి వాహనదారుడు రోడ్డు నియమ నిబంధనలను పాటించి

తమ వాహనాలను నడుపుకో వాలని అలాగే వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడరాదని, అలాగే,అతివేగంగా వాహనాన్ని నడపకూడదని ఆయన సూచించారు.

వాహనదారులు  ఇరువైపులా చూసి మాత్రమే రోడ్డును దాటాలన్నారు .వాహనం నడుపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని ఆయనసూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్ కానిస్టేబుల్ విప్లవ్ కుమార్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పీర్లకు దట్టి సమర్పించిన మాజీ ఎమ్మెల్యే



కొడంగల్ జులై 05 ప్రజా జ్యోతి న్యూస్ : కొడంగల్ పట్టణంలో  పీర్ల పండుగ నువ్వు పురస్కరించుకొని  పట్టణంలోని జామే మస్జిద్ దగ్గర గల పీర్ల మసీదు లో ప్రతిష్టించిన బీబీ ఫాతిమా అలీ అబ్బాస్, ఇమామ్ ఖాసీమ్ పీర్లకు  కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే  ప్రస్తుత రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గురునాథ్ రెడ్డి పూలు, దట్టి సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.  అనంతరం మజీద్ కమిటీ నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎం.గౌసన్, వాహేద్ రజ, అబ్దుల్ సత్తార్, రహమాత్ ఖాన్, అమిర్ ఖాన్, సయ్యద్ మునీర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సరైన ఓటర్ లిస్టు నిర్మాణంలో బిఎల్ఓలదే కీలక పాత్ర.

**వికారాబాద్ అడిషనల్ కలెక్టర్ 55-వికారాబాద్ నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎం. సుధీర్,**






ధారూర్ జులై 05(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల సముదాయంలో శనివారం అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు వికారాబాద్ అడిషనల్ కలెక్టర్ 55-వికారాబాద్ నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎం.సుధీర్, సమక్షంలో సూపర్వైజర్లకు, బిఎల్ఓ లకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది .వికారా బాద్ అడిషనల్ కలెక్టర్ ఎం.సుధీర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనలు బిఎల్ఓ ల నియామకం,ప్రస్తుత పరిస్థితులలో మార్పులు చేర్పులు,క్షేత్రస్థాయిలో ఓటర్లతో మాట్లాడే విధానం, సార్వజనీన వయోజన ఓటు హక్కు అంశాలను మార్గదర్శనం చేయడం జరిగింది.వీటన్నిటిని ప్రొజెక్టర్ సహాయంతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణలో ముఖ్యంగా బీఎల్ఓ లందరిని వివిధ రకాల ఫారములు  తీసుకొని పూరించడం జరిగింది .దాంతో పాటు రోల్ ప్లే ల ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి సమస్య లన్నిటిని ప్రతిబింబిస్తూ చేయించడం జరిగింది.అని తెలియ జేశారు. ముఖ్యంగా ట్రైనింగ్ అనేది నాలుగు సెషన్లలో నిర్వహించబడింది.చివరగా శిక్షణలో గూగుల్ ఫామ్ ద్వారా పరీక్షలు నిర్వహించి వాటి ద్వారా సర్టిఫికెట్లను కూడా పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాజిదా బేగం,నాయబ్ తాహ సిల్దార్ శ్రీమతి అనిత, ఎంపీడీవో నరసింహులు,,నాయబ్ తాహసిల్దార్ విజయేందర్ మాస్టర్ ట్రైనర్లు పాండు, నాగరాజు,నటరాజ్, నరసింహారాజు,ఆర్ఐ స్వప్న దేవేందర్ రెడ్డి,మండలంలోని సూపర్వైజర్లు బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పీర్లకు దట్టి, పూలు సమర్పించిన స్థానిక మాజీ కౌన్సిలర్



**కొడంగల్ జులై 05 ప్రజా జ్యోతి న్యూస్** కొడంగల్ పట్టణంలోని షా బజార్ పీర్ల మసీదు లో ప్రతిష్టించిన హాల్ సాబ్, ఖాసీమ్ దూల, అలీ అబ్బాస్ పీర్ల కు కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్ మాజీ సర్పంచ్ రమేశ్ బాబు, రఫీక్, శివారెడ్డి, మొగులప్ప, సతీష్ తదితరులతో కలిసి పీర్లకు పూలు, దట్టి సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మధుసూదన్ రావు యాదవ్ మాట్లాడుతూ మత సమరస్యానికి ప్రతీక మొహర్రం పండుగని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరుతున్న సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కేసారం లబ్ధిదారులు



**మోమిన్ పేట్ జులై, 5 (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పేద ప్రజలు తమ సొంతింటి కలను నిజం చేసుకుంటున్నారు. శనివారం నాడు మోమిన్ పెట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రవి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ అవస్థలు పడుతున్న మాకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు మా పేదరికాన్ని గుర్తించి మాకు ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య నాయకులు లాయక్ అలీ ఆనందం మైపాల్ నందు విజయ్ కుమార్ మాణయ్య సంగమేశ్ మరియు లబ్ధిదారు లక్ష్మీగారి కమలమ్మ అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులు గౌస్ బాల్ రాజ్ కిష్టయ్య రమేష్ మరియు కార్యకర్తలు శ్రీనివాస్ కుమార్ రాజు శాంతయ్య తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించడమే లక్ష్యం

### సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి

### శంషాబాద్ లో మెగా జాబ్ మేళా-2025

### జాబ్ మేళలో పాల్గొన్న 5 వేల మంది నిరుద్యోగ యువత

### 1500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన నిర్వాహకులు





**రాజేంద్రనగర్, జూలై 05 (ప్రజా జ్యోతి)** నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించడమే లక్ష్యం అని శంషాబాద్ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి పేర్కొన్నారు. శంషాబాద్ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, ఫస్ట్ ఓవర్సీస్ సిటిజన్షిప్ ఆఫ్ ఇండియా ఇఫ్తాకార్ షరీఫ్ ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బేగం గార్డెన్ లో శంషాబాద్ జాబ్ మేళా – 2025 నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు దాదాపు 5000 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారు. జాబ్ నెలలో 1500 మంది నిరుద్యోగ యువతకు జాబ్ అవకాశాలు రావడంతో వారికి శంషాబాద్ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి, ఫస్ట్ ఓవర్సీస్ సిటిజన్షిప్ ఆఫ్ ఇండియా ఇఫ్తాకార్ షరీఫ్, మహమ్మద్ ఉద్దీన్ సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించి ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. కానీ ఎన్ని జాబ్ చేయాల నిర్వహించిన ఎప్పుడు జాబ్ మేళా ఏర్పాటు చేసిన వేలాది మంది నిరుద్యోగ యువత వస్తున్నారని వారందరికీ జాబ్లో అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు జీవించాలన్న ఉద్యోగ అవకాశాలు కచ్చితంగా అవసరమన్నారు. ఎన్నో కంపెనీల నుండి ప్రతినిధులను పిలిచి ప్రతి ఒక్కరికి జాబ్ వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత కూడా ఏ జాబ్ లోనైనా మొదట చేరి జాబ్ నిర్వహిస్తుంటే వారికి ఎక్స్పీరియన్స్ పెరిగి మరో కంపెనీలో జాబులు వచ్చే అవకాశాలుంటాయి అన్నారు. ఈ జాబ్ మేళలో ఉద్యోగ అవకాశాలు రాని నిరుద్యోగ యువత నిరుత్సాహ పడుద్దని ఇందులో అవకాశం రాలేదంటే మనకు మరో రకంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. నిరుద్యోగుల కొరకు తాను నిరంతరం ఉద్యోగం నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సినీ యాక్టర్ ఇంద్రసేన, శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యులు అస్లాం ఖాన్, ప్రశాంత్ రెడ్డి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పాటుపడాలి

### హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



**కూకట్ పల్లి, జులై 05 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్‌లో గల శ్రీ చైతన్య స్కూల్‌లో గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా "స్మార్ట్ లివింగ్ కార్యక్రమం" ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, సుస్థిర జీవన విధానాలను అవలంబించాలని, పచ్చదనాన్ని పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, పర్యావరణ సంరక్షణ పట్ల అవగాహన పెంచుకున్నారు. గ్రీన్ ఇండియా మిషన్ లక్ష్యాలైన అటవీ సంరక్షణ, జీవవైవిధ్యం, కార్బన్ సీక్వెస్ట్రేషన్‌ను, పర్యావరణ సమతుల్యతను సాధించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని శ్రీనివాస రావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఏజీఎం శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ సింధూష, స్కూల్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒకరిపై ఉండాలి

### కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### మైలార్దేవుపల్లిలో ఘనంగా పూరి జగన్నాథ్ రథయాత్ర పండుగ



**రాజేంద్రనగర్, జూలై 05 (ప్రజా జ్యోతి)** స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒకరిపై ఉండాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో పూరి జగన్నాథ్ రథయాత్ర పండగ నిర్వహించారు. ఈ రథయాత్రలో మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తో కలిసి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరిపై ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని ఆకాంక్షించారు. పూరి జగన్నాథ్ స్వామి వారి ఆశీస్సులతో చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, వర్షాలు విరివిగా పడి, పాడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండేల స్వామివారిదీవించాలన్నారు. జన సంగ్రాహంతో కూడిన ఇంత మంచి కార్యానికి సహకరిస్తున్న పోలీస్ సిబ్బందికి మరొకసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడికే జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి, శంకర్, జగన్నాథ్ ఉత్సవ కమిటీ సభ్యులు రాము బాయ్, సునీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగన్నాథ్ రథయాత్రలో పాల్గొన్న జిహెచ్ఎంసి

# డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ జులై 5 ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్, విజయ్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ్ రథయాత్రలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్న అనంతరం,రథయాత్రను ప్రారంబించిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కనువిందుగా, అంగరంగ వైభవంగా యాత్ర నిర్వహించిన నిర్వాహకులకు, కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు జగన్నాథ స్వామి కృపతో మన ప్రాంతానికి, ప్రజల జీవితాలకు శాంతి, ఐశ్వర్యం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. యాత్ర ప్రారంబించిన అనంతరం విస్తారమైన వర్షం కురిసినా, భక్తుల భక్తి భావాన్ని మరింత బలోపేతం చేస్తూ, రథాన్ని భక్తులతో కలిసి ముందుకు లాగారు. భక్తి, శ్రద్ధ, సేవాభావంతో వర్షాన్ని లెక్కచేయకుండా యాత్రను కొనసాగించి ప్రజలలో భక్తిశ్రద్ధను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రతినిధులు,విజయ్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు,అనేక మంది భక్తులు, సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత విస్తృతంగా పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతలపై విద్యార్థులకు సామాజిక అవగాహన.



**కూకట్ పల్లి, జులై 05 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మెరిడీయన్ స్కూల్ ఆధ్వర్యంలో ఆరోగ్యం, మొక్కల పెంపకం, రోడ్డు సేఫ్టీపై విద్యార్థులకు సామాజిక అవగాహన కోసం శనివారం పాఠశాల లోని విద్యార్థులకు, తల్లిదండ్రుల తో పాటు రన్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో పిల్లలు, తల్లిదండ్రులు జుంబా డ్యాన్స్ లో పాల్గొన్నారు. రోడ్డు సేఫ్టీ పై పిల్లలు చేసిన నాటకం పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ ఇలాంటి సోషల్ రెస్పాన్స్ కార్యక్రమాల ద్వారా పిల్లలు తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా ఉంటూ వాటి ప్రాముఖ్యతను పదిమందికి గొప్పగా చెప్పగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం మొక్కలను పంపిణీ చేశారు.

## రాష్ట్ర సీపీఐ 4వ మహాసభలకు ఇంటింటికి విరాళాల సేకరణ

### సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ

**బాలానగర్, జులై 05 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మండల ప్రాంతంలోని వివిధ ప్రాంతాలలో ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా విరాళాలను సేకరిస్తున్నామని సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర సీపీఐ 4వ మహాసభలను ఆగష్టు 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో నిర్వహిస్తున్నామని ఈ సభలకు రాష్ట్రంలోని అన్ని మండలాల నుండి ఎంపిక చేసిన 1000 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని కావున రాష్ట్ర మహాసభల విజయవంతం కొరకు ప్రతి ఒక్కరు సహకరించాల్సిందిగా కోరుతూ కూకట్ పల్లి మండల పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో ఇంటింటికి సీపీఐ కార్యక్రమం సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.




ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మనోచారి, కె. నారాయణ, రాములు, చంద్రమ్మ, రాజు గౌడ్, ఉమారాణి, సరోజ, రిజ్వానా, నాగమణి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ . జులై 5 (ప్రజా జ్యోతి):** గంజాయి ని సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర గంజాయి ముఠా ను రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి 46 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో రైల్వే పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలలో ఒరిస్సా నుంచి మహారాష్ట్రకు గంజాయి రవాణా చేస్తున్న ముఠాను పట్టుకున్నారు. ముగ్గురు మహిళలతో సహా నలుగురు మహారాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వారి నుంచి రూ. 22.93 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు . ఈ నేపథ్యం లో అధికారులు జీఆర్పీ డీఎస్పీ జావేద్ టీమ్




సభ్యులకు ఆర్పీఎఫ్, ఈగల్ టీమ్లు సభ్యులకు అభినందనలు తెలిపారు

## ఆర్య ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులో




**తిరుమలగిరి జులై 5 (ప్రజాజ్యోతి)** ఓల్డ్ బోయినపల్లి ప్రాంతంలోని పేదలకు అత్యాధునిక వైద్యాన్ని తక్కువ ధరలకే అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్య ఆసుపత్రి యాజమాన్యం కృషి చేస్తుంది.నేడు ప్రారంభం కానున్న ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి పద్మారావు,కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ లు హాజరుకానున్నారు.ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ డాక్టర్ శశాంక్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో అన్నిరకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచనున్నారు.కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను అతి తక్కువ ధరలకే పేదలకు అందించడానికి ఆసుపత్రి యాజమాన్యం కృషి చేస్తుంది.ఎంతో మంది పేదలు సరైన వైద్యం అందక అనేక అవస్థలు పడుతున్నారనే కోణంలో ఆలోచించి,పేదలందరికీ సరైన కార్పొరేట్ వైద్యాన్ని వారి బడ్జెట్లోనే అందించాలనే దృఢ సంకల్పంతో ఈ ఆసుపత్రిని ప్రారంభిస్తున్నట్లు యాజమాన్యం పేర్కొంది.

## గ్లోబల్ విజన్ ప్రచారాన్ని ఆవిష్కరించిన సేవ్ ఎర్త్ మిషన్




**హైదరాబాద్, జులై 05 (ప్రజా జ్యోతి) :** ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పర్యావరణ ఉద్యమం సేవ్ ఎర్త్ మిషన్ తన గ్లోబల్ విజన్ ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించినట్లు సేవ్ ఎర్త్ మిషన్ ఇండియా అధ్యక్షుడు సందీప్ చౌదరి శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యవహారాల అంతర్జాతీయ సలహాదారు డా.అజయ్ దేశాయ్ తో కలసి ఆయన మాట్లాడుతూ ఈ బహుళ దేశాల ప్రచారం లక్షలాది మందిని చెట్లను నాటడం, పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడం, నికర సున్నా భవిష్యత్తును నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## బండి రమేష్ కృషి ఫలితం జేఎన్టీయూ కూడలిలో ఆకాశమార్గం

### కాంగ్రెస్ పార్టీ యువ నేత గాదె శివ చౌదరి



**కూకట్ పల్లి, జులై 05 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ నగరంలో అత్యధిక జన రద్దీ ఉండే ప్రాంతాల్లో కెపిహెచ్బి, జేఎన్టీయూ కుడలి నిత్యం వేలాదిగా పాదచారుల అటు ఇటు దాటుతుంటారు. ఆకాశమార్గం పాదచారులకు పెద్ద ఊరట లభిస్తుంది. ఉప్పల్ జంక్షన్ మాదిరిగా ఇక్కడ కూడా అతిపెద్ద ఆకాశమార్గం హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో యుఎమ్ టిఏ ప్రణాళిక సిద్ధం అవుతుందని తద్వారా కెపిహెచ్బి మెట్రో స్టేషన్ – ప్రగతి నగర్ – జేఎన్టీయూ బస్ స్టేషన్ – లులు మాల్ వైపు పాదచారుల సులువుగా చేరుకునే అవకాశం ఉంటుంది. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కి, తెలంగాణ ప్రభుత్వానికి కూకట్ పల్లి, కెపిహెచ్బి ప్రజల తరఫున యువన్నేత గాదెటటట శివ చౌదరి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజావసరర్థం ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని గాదే శివ చౌదరి తెలిపారు.

# కుల మతాలకతీతంగా మొహారం పండుగను జరుపుకోవాలి

## ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్



**కూకట్ పల్లి, జులై 05 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా లో ఉన్న దర్గాలో గౌస్ అశ్వర్యంలో నిర్వహించిన పీర్ల పండుగ ఉత్సవానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పీర్ల దేవుళ్ల ప్రతిమలను పూజించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్, బక్రీద్ తర్వాత జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో మొహర్రం(పీర్ల పండుగ) ఒకటి అని అన్నారు. డివిజన్ ప్రజలందరూ కులమతాలకి అతీతంగా అన్ని పండుగలు ఆనందంగా జరుపుకోవాలని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, ఇమ్రాన్, పద్మారావు, సుబాబా, కళ్యాణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జెన్ కో  డైరెక్టర్ ను సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం.

జెన్ కో  డైరెక్టర్ ను సత్కరిస్తున్న నాయకులు కర్క నాగరాజు ..



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .జులై 5 (ప్రజా జ్యోతి).** నూతన జెన్ కో  డైరెక్టర్ పిల్లి బాలరాజ్ ను అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శనివారం  హైదరాబాదులోని ఆయన ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ క్రమం లో ఆయనకు  పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు ఆయనతో పలు సమస్యలపై ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ దళిత నాయకులు ఆర్.పి.ఐ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ పద్మారావు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు,రాష్ట్ర కార్యదర్శులు ప్రభుదాస్,అప్పలరాజు,పుణ్య భాను ప్రకాష్,రాందేవ్,మోహనకృష్ణ,జోసెఫ్,కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### మణికొండ మున్సిపాలిటీలోని 7 వార్డులలో 7 కోట్ల 52 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జూలై 05 (ప్రజా జ్యోతి)** మణికొండను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధికి కృషి  చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని7 కోట్ల 52 లక్షల తో మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డులలో శివనగర్ కమ్యూనిటీ హాల్, అల్కాపురి, వెంకటేశ్వర కాలనీ, అల్కాపురి టౌన్షిప్, మణికొండ మర్రిచెట్టు, తిరుమల హిల్స్ కాలనీ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, పార్కు అభివృద్ధి, వివిధ అభివృద్ధి పనులకు శనివారం మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్





కుమార్ కలిసి శంకుస్థాపనలు,,ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్ల అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మణికొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలకు ఎంత సేవ చేసిన తక్కువే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ఇంక నియోజకవర్గం లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అన్నింటిని అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, నాయకులు రామకృష్ణారెడ్డి, జితేందర్, మణికొండ మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్, డిఈ శివక్ సాయి, సంజయ్, సిబ్బంది,మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ ఫణీంద్ర ఇంటి ముందు నిరసన బావుటా

## బకాయిలు చెల్లించాలని నిరసన వ్యక్తం చేసిన నిర్మాణ కార్మికులు

**కూకట్ పల్లి, జులై 05 (ప్రజా జ్యోతి) :** తెల్లాపూర్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న ఫణీంద్ర చౌదరి ఇంటి ఎదుట శుక్రవారం నిర్మాణ కార్మికులు ధర్నాకు దిగారు. ఆల్విన్ కాలనీ ఈస్ట్ సాయినగర్‌లో ఉన్న ఫణీంద్ర నివాసం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఎస్ ఎల్ పి ఎంటర్‌ప్రైజెస్ పేరిట రాజు అనే వ్యక్తి సబ్‌కాంట్రాక్టు తీసుకొని కోటి రూపాయల విలువైన పనులు చేసినట్టు తెలిపారు. అయితే కొంత మొత్తాన్ని చెల్లించినప్పటికీ, సుమారు 35 లక్షల వరకు బకాయిలు మిగిలినట్లు కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా "రేపు, మాపు" అంటూ కాలయాపన చేస్తుండటంతో న్యాయం కోసం వీరంతా రోడ్డెక్కారు. తాను చేసిన పనులకు సంబంధించిన బిల్లులు అన్ని చూపించినా ఫణీంద్ర నుంచి ఎటువంటి స్పందన రాలేదని రాజు అనే కాంట్రాక్టర్ ఆరోపించారు. కార్మికులు డబ్బుల కోసం నిత్యం తనను వేధిస్తున్నారనీ, ఫణీంద్ర తమతో




ఒప్పందం లేదంటూ, చెల్లింపులు జరిపినట్లు రిజిస్టర్ బుక్కులు

చూపిస్తూ తప్పుదారి పట్టిస్తున్నాడనీ తెలిపారు. ఈ సమస్యపై జగద్గిరిగుట్ట కొల్లూరు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసినప్పటికీ ఫణీంద్ర పోలీసు స్టేషన్ల కు హాజరుకావడం లేదని వాపోయారు. అధికారులు స్పందించి బకాయిలు ఇప్పించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి చిన్నారుల జీవితాలలో వెలుగులునింపండి**

**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**





**శేరిలింగంపల్లి,జూలై 05(ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ పరిధిలోని పి జె అర్ స్టేడియ ంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) 12వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బ మల్లేశం గుప్తా గారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సీనియర్ నాయకులు గజ్జల యోగ నంద్,టూరిజం డెవల ప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త,కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. దేశంలోనే తలసే మియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,ఆవిర్భవించడం జరిగిందని అన్నారు.

ప్రస్తుతం బ్లడ్ బ్యాంకుల్లో రక్తం తగ్గిపోతుండడంతో తలసేమియా, ఇతరత్రా వ్యాధిగ్రస్తులకు రక్తం ఉపయోగపడుతుందని, రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా గొప్ప విషయ మని,అన్ని దానంల కన్న రక్త దానం గొప్పది అని, రక్తదానం చేద్దాం ఇతరుల ప్రాణాలు కాపాడండి అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రమాదం జరిగినప్పుడు, ప్రసవ సమయంలో, అనారోగ్యం పాలైనప్పుడు రక్తం అవసరం చాలా ఉంటుంద న్నారు.రక్తదానం చేయడం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యంగా ఉన్న వారు ఎన్ని సార్లు రక్తదానం చేసినా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ఎవరు కూడా భయపడకుండా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవా లని పీఏసీ చైర్మన్ గాంధీ గారు కోరారు. యువత లో స్ఫూర్తిని నింపేలా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన ప్రతినిధులను పీఏసీ చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినంది ంచారు.రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన దాతలను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది.రక్తదాతలకు ప్రశంస పత్రాలను ,పురస్కారాలను పీఏసీ చైర్మన్ గాంధీ అందజే యడం జరిగింది.తలసేమియా వ్యాధితో బాధపడు తున్న చిన్నారుల కోసం రక్తదానం చేసిన రక్తదాత లు ప్రాణ దాతలతో సమానము అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, రఘునాథ్ రెడ్డి,నరేందర్ బల్లా,పబ్బ మల్లేష్ గుప్త,గంప సత్యనారాయణ గుప్త, దారం లక్ష్మయ్య గుప్త,చిన్నం సత్యనారాయణ, కట్ట రవి గుప్తా,కంచర్ల వెంకటేష్ గుప్త,ఉట్కూరి శ్రీనివాస్ గుప్త,గౌరీ శంకర్ గుప్త,ముత్యాల శ్రీనివాస్ గుప్త,పబ్బ శ్రీనివాస్ గుప్త సంపత్ గుప్త,మురళి గుప్త,జయకృష్ణ గుప్త,ఐత భాస్కర్, గుప్త, కోటేశ్వర రావు గుప్త,పచ్చిపులుసు శ్రీనివాస్ గుప్త, పృథ్వీ గుప్త,మల్లికార్జున్ గుప్త,కే వి గుప్త,నటరాజు గుప్త,సాయి బాబా గుప్త, మారం వెంకట్ గుప్త,ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎఓసిలో అంతర్గత రోడ్ల నిర్మాణాలు చేయాలని ఎమ్మెల్యే వినతి

**కల్నల్ రాజీవ్ కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి.**



**తిరుమలగిరి జులై 5 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఎఓసి పరిధిలో గల అదనపు రోడ్డుల నిర్మాణం త్వరితగతిన చేపట్టి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవా లని మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కంటోన్మెంట్ బోర్డు ప్రెసిడెంట్ రాజీవ్,కల్నల్ వినయ్ కుమార్,కమాండింగ్ అధికారి జిఎస్ సురేష్ లను కోరారు.ఈమేరకు బొల్లారం టిఎసిఎ హెడ్ క్వార్టర్ లో మల్కాజ్ గిరి ఎమ్మెల్యే కంటోన్మెంట్ బోర్డు ప్రెసిడెంట్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఎన్నో సంవత్స రాలుగా సఫిల్ గూడ రైల్వే వంతెన నిర్మాణం లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైల్వే వంతెన నిర్మాణం పూర్తి స్థాయిలో చేపట్టాలని ఆయనను కోరారు.అందుకు సానుకూలంగా సంపాదించిన బోర్డు అధ్యక్షులు ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## కుత్బుల్లాపూర్ బీజేపీ కార్పొరేటర్ రావుల శేషగిరి కొత్త రాష్ట్రాధ్యక్షుడి స్వాగత ర్యాలీలో పాల్గొన్నారు



**కుత్బుల్లాపూర్ జులై 5(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంరావుల శేషగిరి లితెలంగాణ రాష్ట్రీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఎన్.రామ చంద్ర రావు పార్టీ పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం నందు అమ్మవారిని దర్శించుకొని తదనంతరం అమరవీరుల స్థూపం దగ్గర అమరవీలకు నివాళులు అర్పించి నాంపల్లి బిజెపి పార్టీ ఆఫీస్ వరకు జరిగిన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న లిబిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరిఈ కార్యక్రమంలో మురళీకృష్ణ ,శంకర్, మంజునాథ్ ,శ్రీనివాస్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## యాదమ్మ పార్థివ దేహానికి నివాళు లర్పించిన పలువురు నేతలు

**పడాలను పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యేలు, గ్రంథాలయ చైర్మన్**





**చేవెళ్ల జూలై 05(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షుడు పడాల వెంకట్ స్వామి సతీమణి మాజీ జడ్పీటీసీ సభ్యులు, మాజీ ఎంపిపి పడాల యాదమ్మ వెంకట్ స్వామి శు క్రవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీం భరత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డిలు సొంత గ్రామమైన ముడిమ్యాల్లో తన నివాసంలో యాదమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకట్ స్వామి కుటుంబనికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. యాదమ్మ చేవెళ్ల మండలానికి ఎన్నో సేవాలు చేసిందని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూన్నమని తెలిపారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గం చెరువు గ్రామంలో మౌలాలికి దట్టీలు సమర్పించారు







**మోమిన్ పెట్ జూలై 5 (ప్రజా జ్యోతి )** పల్లె బాలయ్య.డైరెక్టర్ పల్లె ఆనందం. పల్లె శివకుమార్ .శ్రీపల్లెభుజంమనిష్ కుమార్.టిల్లు. చందు. ప్రతి సంవత్సరము దటీలు సమర్పించుకుంటారు గ్రామంలో అనేక కుటుంబాలలో నుంచి దట్టీలు మౌలాలికి సమర్పిస్తారు మాజీ నెంబర్ కిష్టయ్య గత సంవత్సరం అంతా మౌలాలి సంవత్సరం అంతా కాపాడినందుకు గ్రామస్తులు కప్పడం జరుగుతుంది మా కుటుంబాలను మౌలాలి చల్లగా చూడాలని ఆయనకు దట్టి తప్పడం జరుగుతుంది గ్రామస్తులు చల్లగా ఉండాలని మంచి వర్షాలు పడి పంటలు బాగా పండాలని గ్రామ స్వంత దేవుని ఏర్పడడం జరుగుతుంది గ్రామ పెద్దలు చిన్నలు కాకంలో పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర నూతన జెన్ కో డైరెక్టర్ పిల్లి బాలరాజ్ కు పలువురి శుభాకాంక్షలు

**అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు**



**బాలానగర్, జులై 05 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర నూతన జెన్కో డైరెక్టర్ పిల్లి బాలరాజ్ ను అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కలిశారు. శనివారం ఇటీవల తెలంగాణా రాష్ట్ర జెన్కో డైరెక్టర్ గా పదవి భాద్యతలు చేపట్టిన పిల్లి బాలరాజ్ ను నగరంలో ఉన్న జెన్కో కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకే తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ దళిత నాయకులు ఆర్.పి.ఐ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ పద్మారావు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు, రాష్ట్ర కార్యదర్శులు ప్రభుదాస్, అప్పలరాజు, పుణ్య భాను ప్రకాష్, రాందేవ్, మోహనకృష్ణ, జోసెఫ్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి




**18 నెలల నుంచి పట్టించుకోకుండా వ్యవరించడం సరైనది కాదు.**

**యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.**

**ఫీజుల విడుదల కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం- ఎస్ఎఫ్ఐ**

**ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్**

**పరిగి, జూలై 05 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పరిగి నియోజకవర్గం లో నిరసన తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. అనిల్ మాట్లడుతూ రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారని అన్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను కొన్ని కాలేజీ లు బలవంతపు వసూళ్లు చేస్తున్నారని అన్నారు.

అయినా ప్రభుత్వం స్పందించడం లేదని, కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోన్ని కళాశాలలు ముక్కు పిండి మరి ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 5 నుండి 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నిస్తుందని తెలిపారు. 6న ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు,

జూలై 7న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరు కార్యాలయాల ముందు ధర్నాలకు ఎస్ఎఫ్ఐ పిలుపు ఇస్తుందని, ఈ ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కోనసాగింపు ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ , గణేష్, మహేష్, శ్రీనాద్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎం ఏ కరీం**

**పరిగి, జూలై 05 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలో పోల్కంపల్లి, పేట మాధారం, మాధారం గ్రామ పంచాయతీ లను శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎం ఏ కరీం సందర్శించడం జరిగింది. గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, అంటు రోగాలు రాకుండా, కార్యక్రమం లో భాగంగా గ్రామంలోని వీధులను పరిశీలించి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని లేదంటే వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామాలలో నర్సరీ, ఎస్డబ్ల్యూఎం షేడ్,






ఎవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్, చేయడం జరిగింది. గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, పిచ్చి మొక్కల తొలగింపు, గ్రామాలకు కేటాయించిన మొక్కల లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని ఇంద్రమ్మ ఇండ్ల మార్కింగ్ మరియు నిర్మాణంలో వేగవంతం పెంచాలని పంచాయతి కార్యదర్శులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకట్ రెడ్డి, కవిత, దానమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.